ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ.13.12.2024 సమయం 1 9.05 గంటలు

ముఖ్యాంశాలు

1. భారత రాజ్యాంగం 75 ఏళ్ల ఉజ్వల ప్రయాణంపై లోక్‌సభ ఈరోజు ప్రత్యేక చర్చను ప్రారంభించింది.
2. మహాకుంభ్ 2025 ఐక్యత, సమానత్వం చాటే మహాయజ్ఞం అని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు.
3. వ్యవసాయ అవసరాలకు ఇచ్చే రుణాల గరిష్ట పరిమితిని ప్రస్తుతం ఉన్న 1 లక్ష 60 వేల నుంచి 2 లక్షల రూపాయలకు పెంచాలని భారత రిజర్వు బ్యాంక్ ఆదేశాలు జారీ చేసింది.
4. శ్రీలంక అధ్యక్షుడు అనురా కుమార దిశ నాయకే ఈనెల 15వ తేదిన భారత్ ను సందర్శిస్తారు.

## LOK SABHA

భారత రాజ్యాంగం 75 ఏళ్ల ఉజ్వల ప్రయాణంపై లోక్‌సభ లో ఈరోజు ప్రత్యేక చర్చ ప్రారంభం అయింది. తొలుత ఈ చర్చను ప్రారంభించిన రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ ... సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక జీవితంలోని అన్ని అంశాలను స్పృశించడం ద్వారా భారత రాజ్యాంగం దేశ నిర్మాణానికి మార్గం సుగమం చేస్తుంద న్నారు. రాజ్యాంగం దేశ నాగరికత విలువల ను తెలియజేస్తుందని అన్నారు. రాజ్యాంగా న్ని ఏ ఒక్క పార్టీ రూపొందించలేదని, అది భారతదేశ విలువలతో కూడిన అసమానమైన , పరివర్తనాత్మక పత్రమని ఆయన అన్నారు. ఈ చర్చలో పాల్గొన్న కాంగ్రెస్‌కు చెందిన ప్రియాంక గాంధీ వాద్రా మాట్లాడుతూ, పౌరులను సురక్షితంగా ఉంచడానికి రాజ్యాంగం దేశ ప్రజల భద్రతా న్యాయం,

ఐక్యత, భావ వ్యక్తీకరణ హక్కుకు కవచం వంటిదని అన్నారు. సమాజ్‌వాదీ పార్టీకి చెందిన అఖిలేష్ యాదవ్ మాట్లాడుతూ ... ప్రజాస్వామ్యానికి రాజ్యాంగమే ఆత్మ వంటిదని అన్నారు. 75 ఏళ్ల తర్వాత మళ్లీ రాజ్యాంగంపై సభలో చర్చ జరుగుతుందన్నారు. తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన కళ్యాణ్ బెనర్జీ మాట్లాడుతూ... గత 10 సంవత్సరాలుగా దేశంలోని లౌకిక స్వరూపానికి ముప్పు ఏర్పడిందని అన్నారు . సమాజంలోని అన్ని వర్గాల సామాజిక , ఆర్థిక ప్రగతికి రాజ్యాంగం బాటలు వేస్తుందని జనతాదళ్ యునైటెడ్ ఎంపీ , కేంద్ర మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ అన్నారు. ఈ చర్చలో టీడీపీ ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కూడా పాల్గొని మాట్లాడారు.

NSD

## LS – ADJOURNED

సిబిఐ జడ్జి బి హెచ్ లోయా మృతికి సంబంధించి టిఎంసి ఎంపి మహువా మొయిత్రా చేసిన వ్యాఖ్యలతో లోక్ సభలో గందరగోళం నెలకొనడంతో సభ ఈ సాయంత్రం 6:15 గంటలకు వాయిదా పడింది. భారత రాజ్యాంగం 75 సంవత్సరాల ప్రస్థానంపై ప్రత్యేక చర్చ సందర్భంగా , ఇది న్యాయవ్యవస్థ ద్వారా పరిష్కరించబడిన కేసు అని TMC MP చేసిన వ్యాఖ్యలకు కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరెన్ రిజిజు తీవ్ర అభ్యంతరం తెలిపారు. టీఎంసీ ఎంపీపై పార్లమెంటరీ నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని ఆయన సభకు తెలియజేశారు. గందరగోళం మధ్య , బిర్లా సభను అరగంట పాటు సాయంత్రం 5.53 వరకు వాయిదా వేశారు. మొదటి వాయిదా తర్వాత సభ సాయంత్రం 5:53 కు సమావేశమైనప్పుడు, బిజెపి జగదాంబిక పాల్ రాజ్యాంగంపై మాట్లాడటానికి నిలబడినప్పుడు, విపక్షాలు గందరగోళం సృష్టించారు. దీంతో సభను 6:15 గంటలకు సభ వాయిదా వేశారు.

NSD

## LS-FISHERMEN IN PAKISTAN JAILS

2014 నుంచి భారత ప్రభుత్వం చేసిన గట్టి ప్రయత్నాల వల్ల పాకిస్థాన్ జైళ్లలో మగ్గుతున్న 2,639 మంది భారత జాలర్లు విడుదలయ్యారని ప్రభుత్వం తెలిపింది. కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి జై శంకర్ లోక్ సభలో ఈరోజు ప్రశ్నోత్తరాల సమయంలో మాట్లాడుతూ... 2008లో

భారత్, పాకిస్థాన్ లు సంతకాలు చేసిన కాన్సులర్ అందుబాటు ఒప్పందం ప్రకారం ఇరు దేశాలు జైళ్లల్లో మగ్గుతున్న పరస్పర దేశాల పౌర ఖైదీలు, జాలర్ల సమాచార జాబితాను ఇచ్చిపుచ్చుకోవాలని అన్నారు. ప్రతి సంవత్సరం జనవరి 1వ తేదిన, జూలై 1వ తేదిన ఈ జాబితాలను ఇచ్చిపుచ్చుకోవాలన్నారు. ఈ సంవత్సరం జూలై 1న జాబితాలను ఇచ్చిపుచ్చుకోవడం జరిగిందని, డామన్ డయ్యూకి చెందిన 24 మంది జాలర్లతో పాటు 211 మంది భారతీయ ఖైదీలు తమ జైళ్లలో ఉన్నట్లు పాకిస్థాన్ స్పష్టం చేసిందన్నారు. ఈ జాలర్లకు కాన్సులర్ అందుబాటు జరిగిందని, వారి జాతీయతను గుర్తించి పాకిస్థాన్ ప్రభుత్వానికి తెలియజేసినట్లు వివరించారు. వీరిని వీలైనంత త్వరగా విడుదల చేసి స్వదేశం పంపాలని పాకిస్థాన్ ను కోరినట్లు జై శంకర్ తెలిపారు.

NSD

**PRESIDENT OF INDIA:**

శీతాకాలం విడిదిలో భాగంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈనెల 17వ తేదిన హైదరాబాద్ లోని బొల్లారం రాష్ట్రపతి నిలయం చేరుకుంటారు . రాష్ట్రపతి పర్యటన సందర్భంగా విస్తృతంగా ఏర్పాట్లు చేశారు . మంగళవారం నాడు హకీంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు. ఈనెల 20న రాష్ట్రపతి సికింద్రాబాద్ కాలేజ్ ఆఫ్ డిఫెన్స్ మేనేజ్మెంట్ లో పట్టభద్రులైన వారికి రాష్ట్రపతి గౌరవ చిహ్నాలను ప్ర దానం చేస్తారు . ఈనెల 21వ తేదీ వరకు శీతాకాలం విడిది కొనసాగుతుంది. రాష్ట్రపతి నిలయంలో బస సందర్భంగా ద్రౌపది ముర్ము సందర్శకుల సమాచార కేంద్రాన్ని, ఇతర సౌకర్యాలను కూడా ప్రారంభిస్తారు.

NSD

## REV PM PRAYAG

మహాకుంభ్ మేళా 2025 ఐక్యత, సమానత్వం చాటే మహాయజ్ఞం అని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. వచ్చే ఏడాది జనవరి 13 నుంచి అధికారికంగా ప్రారంభమై ఫిబ్రవరి 26 వరకు కొనసాగనున్న మహాకుంభ్-2025ను ప్రదానమంత్రి లాంఛనంగా ప్రారంభించా రు. అనంతరం

ప్రయాగ్‌రాజ్‌లోని సంగం ప్రాంతంలో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా, ప్రయాగ్‌రాజ్‌లో మౌలిక సదుపాయాలను పెంపొందించడానికి , అనుసంధానాన్ని కల్పించడానికి ఉద్దేశించిన సుమారు 5 ,500 కోట్ల రూపాయల విలువైన వివిధ రైలు , రహదారి అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధాన మంత్రి ప్రారంభించారు. ఈ మహా కుంభ మేళా ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ నిజమైన విలువను తెలియజేస్తుందన్నారు. గత ప్రభుత్వాల పాలనపై విచారం వ్యక్తం చేసిన నరేంద్రమోదీ, భారతీయ సంస్కృతి పట్ల ఉన్న నిర్లిప్తత కారణంగా మహా కుంభ మేళాకు ఇంతకు ముందు తగిన ప్రాధాన్యత ఇవ్వలేదని , అయితే ఇప్పుడు ఎంతో ప్రాధాన్యం లభిస్తోందన్నా రు. ప్రధాన మంత్రి ఈ సందర్భంగా భరద్వాజ్ ఆశ్రమ కారిడార్ , శృంగవర్‌పూర్ ధామ్ కారిడార్, అక్షయవత్ కారిడార్, హనుమాన్ మందిర్ కారిడార్‌లతో సహా ప్రధాన ఆలయ కారిడార్‌లను కూడా ప్రారంభించారు. సంస్కృతి , వారసత్వ సంపదను పెంపొందించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని నరేంద్రమోదీ తెలిపారు.

NSD

## MEA-SRI LANKA PREZ VISIT

శ్రీలంక అధ్యక్షుడు అనురా కుమార దిశ నాయకే ఈనెల 15వ తేదిన భారత్ ను సందర్శిస్తారు. ఆయన మన దేశ పర్యటనకు అధ్యక్ష హోదాలో రావడం ఇది మొదటిసారని భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ తెలిపారు. ధిశ నాయకే రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలుసుకుంటారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీతో పరస్పరం ఆసక్తి గల ద్వైపాక్షిక, ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై చర్చిస్తారు. శ్రీలంక అధ్యక్షుడు కొత్త ఢిల్లీలో వాణిజ్య కార్యక్రమంలో పాల్గొంటారు. బోద్ గయ్ ని సందర్శిస్తారు. ఇరు దేశాల మధ్య బహుముఖ, ప్రయోజనకర సహకారాన్ని మరింత బలోపేతం చేస్తుందని రణధీర్ జైశ్వాల్ తెలిపారు.

NSD

## BLINKEN-TURKEY

సిరియా నుంచి ఆ దేశ అధ్యక్షుడు బసర్ అల్ అసద్ పారిపోయిన దరిమిలా దేశంలో ఇస్లామిక్

తీవ్రవాదులు అరాచకం సృష్టించకుండా అరికట్టేందుకు నిరతంరం కృషి చేయాల్సిన అవసరం ఉందని అమెరికా విదేశాంగ శాఖ మంత్రి అంటోని బ్లింకన్, తుర్కియా విదేశాంగ మంత్రి హకెన్ ఫిదాన్ లో జరిపిన సమావేశంలో అభిప్రాయ పడ్డారు. అంకారలో ఈ సందర్భంగా బ్లింకన్ మాట్లాడుతూ... ఐసిస్ తీవ్రవాద ఖలీఫత్ ను నిర్మూలించేందుకు అనేక సంవత్సరాలుగా అమెరికా, తుర్కియాలు తీవ్ర కృషి చేశాయని చెప్పారు. మళ్లీ సిరియాలో సంకట పరిస్థితి లేకుండా చూసేందుకు తాము కృషి చేయవలసిన ఆవశ్యకత ఎంతో ఉందని అన్నారు. సిరియాలో సాధ్యమైంత త్వరగా సుస్థిరతను సాధించేందుకు, తుర్కియా ఎంతో ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఆ దేశ విదేశాంగ మంత్రి తెలిపారు.

NSD

**RBI:**

వ్యవసాయ అవసరాలకు ఇచ్చే రుణాల గరిష్ట పరిమితిని ప్రస్తుతం ఉన్న 1 లక్ష 60 వేల నుంచి 2 లక్షల రూపాయలకు పెంచాలని భారత రిజర్వు బ్యాంక్ ఆదేశాలు జారీ చేసింది. ఎటువంటి పూచీకత్తు లేకుండా ఇచ్చే ఈ సవరించిన రుణాల అమలు ఉత్తర్వులను జనవరి ఒకటో తేదీ నుంచి అమలు లోకి తీసుకు రానున్నట్లు బ్యాంకు తెలిపింది. రుణ గరిష్ట పరిమితిని పెంచిన సమాచారాన్ని అన్ని మీడియా ఛానల్స్ ద్వారా ప్రచారంలో తీసుకురావాలని, రైతులందరికీ ఈ పెంపుదల గు రించి అవగాహన కల్పించాలని ఆర్బిఐ ఆదేశించింది.

NSD

## PRADHAN- WOMEN WORKSHOP

మహిళల అభివృద్ధి నుంచి మహిళా నాయకత్వంలోని అభివృద్ధి దిశగా పరివర్తన తీసుకు వచ్చేందుకు ప్రభుత్వం కట్టుబడి వుందని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ చెప్పారు. కొత్త ఢిల్లీలో ఈరోజు ఆయన మహిళా నాయకులు పేరుతో నిర్వహించిన ఒక రోజు శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ... 2020 జాతీయ విద్యా విధానం దార్శనీకతకు

అనుగుణంగా ప్రతి స్థాయిలో మహిళలకు సాధికారత కల్పించాలని, ఈ కార్యక్రమం స్పష్టం చేస్తుందని చెప్పారు. నిర్ణయ నిర్మాణ వ్యవస్థలో, తమకు కావలసిన జీవితాన్ని ఎంచుకోవడంలో మహిళలకు భాగస్వామ్యం ఉందని తెలియజెప్పేందుకు భారతీయ మహిళా సాధికారత నమూనాను తయారు చేయాలని విద్యా శాఖ మంత్రి ఈ సందర్భంగా చెప్పారు.

NSD

**అల్లు అర్జున్**

హైదరాబాద్ సంధ్యా థియేటర్ తొక్కిసలాట కేసులో సినీ నటుడు అల్లు అర్జున్ కు నాంపల్లి కోర్టు 14 రోజుల రిమాండ్ విధించగా, హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. నాలుగు వారాల పాటు అల్లు అర్జున్ పై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని పోలీసులను ఆదేశించింది. అల్లు అర్జున్ వేసిన క్వాష్ పిటిషన్ పై విచారణను జనవరి 21కి వాయిదా వేస్తూ తీర్పునిచ్చింది.

**LOK SABHA**

The Lok Sabha today began a special discussion on the glorious journey of 75 years of the Constitution of India. Initiating the discussion, Defence Minister Rajnath Singh said, Indian Constitution paves the way for nation building by touching all aspects of social, economic, political and cultural life. He said, Constitution is the expression of the country’s civilizational values. In a veiled attack on the opposition Congress, Mr Singh said, in the last few years attempts have been made to project the Constitution as a contribution of a particular party. He said, the Constitution is not a contribution of any single party but an unparalleled, transformative document aligned with values of India.

Participating in the discussion, Priyanka Gandhi Vadra of Congress said, the Constitution is the safety armour to keep the citizens safe. She said, it is the armour to justice, unity and the right to express. She alleged that through lateral entry and privatisation, the government is trying to weaken reservation.

Participating in the debate, Akhilesh Yadav of Samajwadi Party said, Constitution is the soul of democracy. He said, the House is again discussing the constitution after 75 years. Mr Yadav said, the Constitution is the true protector of the downtrodden and oppressed in the country. He claimed that several communities are suffering due to lack of

representation and reservation.

Noting that secularism is a part of the preamble, Kalyan Banerjee of Trinamool Congress alleged that the secular fabric of the country is under threat over the last 10 years.

Janata Dal United MP and Union Minister Rajiv Ranjan Singh (Lalan) said, the Constitution paves the way for social and economic progress for all sections of the society. TDP MP Dr. Byreddy Shabari also participated in the discussion.

**PKM : MEENU EPP 13.12.2024**

**LS - ADJOURNED**

The Lok Sabha was adjourned till 6:15 PM following the noisy scene in the House following the remarks of TMC MP Mahua Moitra in connection with the death of a CBI Judge B H Loya. During the special discussion on the glorious journey of 75 years of the Constitution of India, Union Parliamentary Affairs Minister Kiren Rijiju took strong exception to the remarks of TMC MP saying that it was a settled case by the Judiciary. He informed the House that appropriate action will be taken as per Parliamentary norms against the TMC MP. Amid the din , Mr Birla adjourned the House for half an hour till 5.53 PM. When the house met after the first adjournment at 5:53 PM, BJP Jagdambika Pal rose to speak on the constitution, the opposition created rukus following which the Chair adjourned the house till 6:15 PM.

**<><><>PARLIAMENT TEAM/1814**

**PKM : MEENU EPP 13.12.2024**

**LS-FISHERMEN IN PAKISTAN JAILS**

The sustained efforts by the Government since 2014 have resulted in the release of 2639 Indian fishermen languishing in Pakistan jails. The Minister for External Affairs, Dr Subrahmanyam Jaishankar gave this information in Lok Sabha today during the question hour. The information provided says that the India-Pakistan Agreement on Consular Access signed in 2008 mandates that both the countries exchange the lists of civilian prisoners and fishermen lodged in the jails of the others. The lists are exchanged on January 1 and July 1 of every year. According to the lists exchanged on July 1 this year, Pakistan has acknowledged the custody of 211 Indians including 24 fishermen from Daman and Diu. These fishermen have been provided consular access and their Indian nationality has been confirmed and conveyed to the Government of Pakistan. They have been asked to

expedite the release and repatriation of Indians apprehended by them.

**<><> Parliament Team 1732**

**PKM : MEENU EP-I 13.12.2024**

**REV PM PRAYAG**

Prime Minister Narendra Modi today said that Mahakumbh 2025 will be such a Mahayagya of Unity and Equality, which will guide the nation and it will be discussed all over the word. He was speaking at a public gathering in Sangam area of Prayagraj after formally inaugurating the Mahakumbh-2025, which will officially start from 13th of January next year and will continue till 26th of February. On the occasion, Prime Minister Modi launched development projects worth around **5500 crore Rupees**, which includes various rail and road projects to boost infrastructure and provide seamless connectivity in Prayagraj. Speaking on the occasion, Mr. Modi said that a new history will be created on the sacred land of Prayagraj during Mahakumbh which is a rare event symbolizing the power of collectiveness and ending every kind of inequality where it is based on caste or class. It also represents the true value of Ek Bharat Shreshtha Bharat and guides the nation.

**(S/B- PM on importance of Kumbh)**

Lamenting the rule of previous governments, Mr. Modi said that earlier adequate importance was not given to Kumbh because of their detachment with the Indian culture but this is not the case now. Now his government has started many projects for Kumbh and the connectivity of the city.

**(S/B-PM)**

The Prime Minister also inaugurated major temple corridors on the occasion which include Bharadwaj Ashram corridor, Shringverpur Dham corridor, Akshayvat corridor, Hanuman Mandir corridor among others. He said that his government is working towards enrichment of the culture and heritage.

**(S/B- PM on Ayodhya kashi and corridor)**

In line with his commitment towards Swachh and Nirmal Ganga, Prime Minister inaugurated projects of interception, tapping, diversion and treatment of minor drains leading to river Ganga, which will ensure zero discharge of untreated water into the river. He said that his government is working towards the goal of clean Ganga. He also gave advanced tanks to the people involved in keeping the mela premises clean.

**(S/B-PM)**

Prime Minister Modi also launched the Kumbh Sah’AI’yak chatbot that provides details to give guidance and updates on the events to devotees on Mahakumbh Mela 2025. He said that this Kumbh will be remembered for the Sangam of Technology and Artificial intelligence.

**(S/B-PM on AI Chatbot)**

Earlier, Prime Minister Narendra Modi reached Prayagraj this afternoon and performed pooja and darshan at Sangam Nose, Akshay Vata Vriksh, Hanuman Mandir and Saraswati Koop. He undertook cruise journey at Sangam area to see the arrangements of the Kumbh. The cruise services will be available to devotees this Kumbh. He also undertook a walkthrough of Mahakumbh exhibition site.

<>**SUSHIL CHANDRA TIWARI / PRAYAGRAJ/MAIL/1721**

**PKM EP-I 13-12-2024**

**MEA-SRI LANKA PREZ VISIT**

President of Sri Lanka Anura Kumara Dissanayake is scheduled to visit India on the 15th of this month. Briefing the media, External Affairs Ministry Spokesperson Randhir Jaiswal said that this will be Mr. Dissanayake’s first visit since his election as the President of Sri Lanka. He also said that during his three-day visit Mr. Dissanayake will meet President Droupadi Murmu and hold discussions with Prime Minister Narendra Modi on bilateral, regional, and international issues of mutual interest. Mr. Jaiswal added that he will also attend a business event in the national capital and will visit Bodh Gaya. He also added that this visit will further strengthen the multifaceted and mutually beneficial cooperation between the two countries.

**<><><>SUMIT/ANAND/1730**

**PKM EP-II 13/12/24**

**BLINKEN-TURKEY**

U.S. Secretary of State Antony Blinken and Turkish foreign minister Hakan Fidan today discussed the need for continued efforts to counter any resurgence of Islamic State terrorists in Syria following the fall of Bashar-al Assad. Speaking after their meeting in Ankara, Mr. Blinken said, both countries worked very hard over many years to ensure the elimination of the territorial caliphate of ISIS. He said, to ensure that threat does not rear

its head again, it is imperative that we keep at those efforts. Mr. Fidan said that Turkey's priority in Syria is to ensure stability as soon as possible and to prevent terrorism from gaining ground.

<><><>**PARAS/NET/1750**

**PKM EP-I 13.12.2024**

**PRADHAN- WOMEN WORKSHOP**

Education Minister Dharmendra Pradhan today said that the government is committed to bring a transformative shift from women’s development to women-led development. He said this while inaugurating a one-day workshop titled Women Leaders: Shaping Academic Excellence for VIKSIT Bharat @ 2047 in New Delhi. The Minister highlighted how the workshop emphasizes the empowerment of women at every level of education aligning with the vision of National Education Policy 2020.

Mr. Pradhan emphasized that an Indian model of women empowerment has to be created to ensure that women belong to all decision-making structures and life choices. He also mentioned that Nari Shakti is a symbol of strength, resilience and hope, and treating women with respect is an inherent value of Indian civilization. The workshop aims to showcase how women are elevating educational standards in higher education and also equip and inspire them for leadership roles.

**<><><>SUMIT/1749HRS**